క్లుప్తంగా

రెంజర్లలో మేడే వారోత్సవాలు



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో శనివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ర జెండాను ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న ఎగుర వేశారు. కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న మోదీ సర్కార్‌ను ఎన్నికల్లో గద్దె దించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్, సాయమ్మ, విజయ, బీడీకార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ నియామకం



మాక్లూర్: బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా మండలంలోని గొట్టిముక్కలకు చెందిన శ్రీకాంత్ నియామకం అయ్యారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సురేశ్‌నాయక్ శ్రీకాంత్‌కు నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివరాజ్, గంగోనే సంతోష్, ప్రవీణ్‌రెడ్డి, రాజశేఖర్‌రాథోడ్, ముప్పా గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వేల్పూర్: లక్కోరలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మమత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ. పది వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు దామోదర్‌గౌడ్, ఆత్మచరణ్, రాము తదితరులు ఉన్నారు.

6 నుంచి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

రుద్రూర్: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య నగరేశ్వర మందిరంలో ఈనెల 6 నుంచి 11వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు పతాంజలి యోగా కేంద్రం సభ్యులు శనివారం తెలిపారు. శిబిరంలో ప్రతి విద్యార్థికి యజ్ఞంపై అవగాహన, యోగ, ప్రాణాయామము, ధ్యానంపై శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు పతాంజలి యోగా సమితి సభ్యులు సంప్రదించాలని కోరారు.

ప్రశంసాపత్రాలు అందజేత



ఆర్మూర్‌టౌన్: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హరిచరణ్ మార్వాడి పాఠశాలలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆర్మూర్‌లోని నటరాజ నృత్యనికేతన్‌కి చెందిన 15 మంది విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. విద్యార్థుల ప్రదర్శనకు అతిథులు అభినందించి ప్రశంసా పత్రాలు, శాలువాలతో సత్కరించారని గురువు బాశెట్టి మృణాళిని తెలిపారు.

ఘనంగా హరినామ సప్తాహం



బోధన్‌రూరల్: మండలంలోని కల్దుర్కిలో అఖండ హరినామ సప్తాహం శనివారం కొనసాగింది. హనుమాన్ ఆలయం వద్ద భజనలు, సంకీర్తనాలతో సప్తాహం చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా..



రుద్రూర్: గుండెపోటుతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన కాసుల ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న ఆయన స్నేహితులు రూ. 25,500 నగదును కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. తాము అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.

ఒకే గది 50 మంది..

- దయనీయ స్థితిలో బాల్కొండ గ్రంథాలయం
- ఇబ్బందుల్లో పాఠకులు
- పట్టించుకోని అధికారులు



బాల్కొండలోని గ్రంథాలయం



నేలపై కూర్చుని చదువుతున్న పాఠకులు

బాల్కొండ: మండల కేంద్రంలోని గ్రంథాలయం సమస్యలకు నిలయంగా మారింది. దీంతో గ్రంథాలయానికి వచ్చే పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రంథాలయం రెండు ఇరుకు గదులతో కొనసాగుతోంది. ఇందులో ఒకటి గ్రంథ పాలకుడి కార్యాలయంగా కేటాయించగా మరో గదిని పాఠకులకు కేటాయించారు. పోటీ పరీక్షలు వెలువడుతున్న నేపథ్యంలో ఈ గ్రంథాలయానికి పాఠకుల తాకిడి పెరుగుతోంది. నాటి నుంచి ఈ గ్రంథాలయంలో అనేక సమస్యలు నెలకొన్నాయి. గతంలో 20కు మించి ఉండని పాఠకులు ప్రస్తుతం 50కి చేరింది. వీరికి సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు.

ఖాళీగా గ్రంథపాలకుడి పోస్టు

గ్రంథపాలకుడి పోస్టు గత నాలుగేళ్లుగా ఖాళీగా ఉంది. దీంతో ఇన్‌చార్జి గ్రంథ పాలకురాలితో కొనసాగుతోంది. ఇన్‌చార్జి గ్రంథ పాలకురాలు సమయ పాలన కేటాయించక పోవడంతో పాఠకులకు సౌకర్యాలు నెలకొంటున్నాయి. రెండు గ్రంథాలయాల్లో విధులు ఉన్నాయంటూ ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళ్తున్నారో తెలియడం లేదు. దీంతో పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం తీయాల్సిన గ్రంథాలయం సమయానికి తెరుచుకోవడం లేదు. పాఠకులు బయడే నిల్చువాల్సిన పరిస్థితి నెలకొంటోంది.

నేలపైనే చదువులు

గ్రంథాలయంలో సరైన వసతులతో పాటు పాఠకులు కూర్చోడానికి కుర్చీలు సైతం లేవు. దీంతో పాఠకులు నేలపైనే కూర్చొని చదువుతున్నారు. కుర్చీలను ఇన్‌చార్జి గ్రంథ పాలకురాలు తన గదిలో పెట్టుకుని తాళం వేసుకున్నారని పాఠకులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించి, పూర్తిస్థాయి గ్రంథపాలకుడిని నియమించాలని పాఠకులు కోరుతున్నారు.

గ్రంథ పాలకులు రావడం లేదు



గ్రంథాలయానికి ఇన్‌చార్జి గ్రంథ పాలకులు సమయానికి రావడం లేదు. ప్రతి సోమ, బుధవారం రెండు రోజులు మాత్రమే వచ్చి పోతున్నారు. కానీ పూర్తిస్థాయిలో ఉండక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కనీసం కూర్చోడానికి కుర్చీలు లేవు. అధికారులు స్పందించి గ్రంథ పాలకురాలిని మార్చాలి.

– మీరా చంద్రశేఖర్, పాఠకుడు

ఎలాంటి ఇబ్బంది లేదు..

గ్రంథాలయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. కనీస సౌకర్యాల కోసం ప్రభుత్వం మూత్రశాలలు, మరుగు దొడ్లు నిర్మించేందుకు రూ. 15 లక్షలు కేటాయించింది. పనులు కొనసాగుతున్నాయి. డిచ్‌పల్లి, బాల్కొండలో రెండు చోట్ల విధులు ఉండడంతో కొంత ఆలస్యమవుతోంది. పాఠకులకు సరిపడా కుర్చీలు ఉన్నాయి.

– వాణి, ఇన్‌చార్జి గ్రంథపాలకులు, బాల్కొండ

ఓటేసిన శతాధిక వృద్ధురాలు



జీజీ నడ్కుడలో ఓటు వేస్తున్న 101 ఏళ్ల మల్లుబాయి



మామిడిపల్లిలో ఓటు వేస్తున్న దివ్యాంగురాలు గంగామణి

డొంకేశ్వర్: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఇంటి నుంచి ఓటు సేకరించే (ఓట్ ఫ్రమ్ హోం) ప్రక్రియ శనివారం మండలంలో పూర్తయింది. స్పెషల్ టీం ఆధ్వర్యంలో ప్రిసైడింగ్ అధికారులు మండలంలోని పదమూడు గ్రామాల్లో పర్యటించారు. బీఎల్‌వోలు ముందుగానే గుర్తించిన 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇంటి వద్దకే వెళ్లి వారి ద్వారా ఓటును సేకరించారు. మండల వ్యాప్తంగా 32 మందిని గుర్తించగా, 30 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జీజీ నడ్కుడ గ్రామంలో శతాధిక వృద్ధురాలు మల్లుబాయి (101) ఓటు వేసింది. ఓటు వేసిన బ్యాలెట్ పత్రాలను అధికారులు సీల్ చేసి తీసుకెళ్లారు. ప్రిసైడింగ్ అధికారుల వెంట ఆర్‌ఐ రాజేశ్వర్, సర్వేయర్ కిషన్, బీఎల్‌వోలు ఉన్నారు.

మామిడిపల్లిలో..

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో నివాసం ఉండే 53 ఏళ్ల గంగామణికి వైకల్యం తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఇప్పటివరకు ఓటు హక్కును వినియోగించుకోలేక పోయింది. కేంద్ర ఎన్నికల సంఘం గత అసెంబ్లీ ఎన్నికల నుంచి 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతం మించి వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఓట్ ఫ్రమ్ హోమ్ అనే సౌకర్యాన్ని కల్పించింది. దీంతో గంగామణి ఓటు ఫ్రమ్ హోమ్ ద్వారా మొదటిసారి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఓటు వేయాలని తన కల నేటికి సాకారం కావడంతో గంగామణి తో పాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

హామీలు నెరవేర్చని బీజేపీని ఓడించాలి

బోధన్: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేశ్ అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట్ ప్రాంతంలో పార్టీ సభ్యులు, మహిళలతో సమావేశం నిర్వహించారు. మతాల మధ్య విద్వేషాలు సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాలని పేర్కొన్నారు. పీవోడబ్ల్యూ నాయకురాలు నాగమణి, ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

- ఎంపీ ధర్మపురి అర్వింద్



కొండూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి



జన్నేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

సాక్షి, నెట్‌వర్క్: కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవాలని ప్రజలు పూజలు చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. నవీపేట మండలంలోని జన్నేపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన ప్రచార వేదికపై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఆలూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీ అర్వింద్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ మూడో సారి అధికారంలోకి వస్తే ప్రపంచంలోనే తృతీయ ఆర్థికశక్తిగా ఎదుగుతుందన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డితో కలిసి ఎంపీ అర్వింద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. నందిపేట మండలంలోని సీహెచ్ కొండూర్, ఉమ్మెడ గ్రామాల్లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈజీఎస్ పనుల వద్దకు వెళ్లి కేంద్రం చేపడుతున్న పథకాలను వివరించారు. పొతంగల్ మండల కేంద్రంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం



సాలూరలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు చెరుకురసంతో అభిషేకం చేస్తున్న నాయకులు



రాకాసీపేట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- తెలంగాణ విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



పెర్కిట్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని లోక్ సభ ఎన్నికల్లో గెలిపించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో శనివారం అన్వేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రజలను కోరారు. బోధన్ పట్టణ కేంద్రంలోని రాకాసీపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నవీపేట మండలంలోని నాళేశ్వర్, బినోలలో ఉపాధి హామీ కూలీలు, రైతులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు చెరుకు గడలతో ర్యాలీ నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు చెరుకు రసంతో నాయకులు అభిషేకం చేశారు. వర్ని మండలంలోని కునిపూర్‌లో పీసీసీ డెలిగేట్ కొనిపూర్ రాజిరెడ్డి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నందిపేట మండలంలోని కుద్వాన్‌పూర్, శాపూర్, నందిపేటలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. బోధన్ పట్టణంలోని 15 వార్డులో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. రుద్రూర్ మండలంలోని పలు గ్రామాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు.

ప్రజలను దోచుకోవడానికే..

ప్రజలను దోచుకోవడానికే ప్రధాని నరేంద్ర మోదీ కొత్త పన్నాగాలకు తెరలేపారని ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆరోపించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో శనివారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. బీజేపీ అధికారంలోకి వస్తే భారత దేశంలో కర్కశత్వ పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం



ఏపీవోను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ

రెంజల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లోలపు రజని అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎన్నికల ప్రచార సమావేశాలకు వెళ్తున్న ఉపాధి కూలీలకు హాజరు ఎలా వేస్తారని ఏపీవో శరత్‌ను ఎంపీటీసీ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి స్థానిక నాయకులు సమావేశాలు నిర్వహించే గ్రామాలకు కూలీలను తరలిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశాలకు వెళ్లిన కూలీలకు క్షేత్ర సహాయకులు హాజరు ఎలా వేస్తారని నీలా, వీరన్నగుట్ట ఎంపీటీసీలు గడ్డం స్వప్న, గంగాలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరన్నగుట్ట పాఠశాల ప్రహరీ త్వరగా నిర్మించాలని తాగుబోతులకు అడ్డాగా మారుతోందని ఎంపీటీసీ గంగాలత మండిపడ్డారు. నీలా గ్రామ సంఘం సీఏ గంగాధర్‌ను మార్చాలని ఆయన స్థానంలో మహిళను నియమించాలని డిమాండ్ చేశారు. రెండు సంఘాల నుంచి రూ. 2.35 లక్షల సొమ్ము దుర్వినియోగమైనట్లు ఆడిట్ నివేదికలో తేలినా గ్రామానికి ఎందుకు రావడంలేదని ఏపీఎంను ప్రశ్నించారు. సర్పంచులు లేకపోవడంతో సమావేశం సాదాసీదాగా ముగిసింది. సమావేశంలో జడ్పీటీసీ విజయ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు గంగాలత, స్వప్న, లక్ష్మి రుక్మిణి, సంయుక్త, అసద్‌బేగ్, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న వినయ్

నందిపేట్: మండలంలోని శాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఆయన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నంగి మల్లయ్య, సదర్‌భోజన్న, ఉప్పరి ప్రవీణ్, నార్ల శ్రావణ్, గుర్రపు భోజన్న, సతీశ్, సుధాకర్, రంజిత్, రాజలింగం, ఉద్దిరి రాజేందర్, కిరణ్, భోజన్న, చిన్నయ్య, గంగాధర్, సాయన్న, లక్ష్మీనారాయణ, గంగారాం, సాయన్న, సంతోష్, అర్వింద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కాంట్రాక్టర్

- నాయకులను నిలదీసిన కార్యకర్తలు

రెంజల్: మండలంలోని నీలాక్యాంపుకు చెందిన కాంట్రాక్టర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై గ్రామానికి చెందిన ముఖ్య కార్యకర్తలు ప్రచారానికి వెళ్లిన నాయకులను నిలదీశారు. శనివారం నీలాక్యాంపుకు చెందిన కాంట్రాక్టర్ సింహరాయులు నిజామాబాద్‌లోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నీలా చెరువులో ప్రచారం ముగించుకుని వచ్చిన పార్టీ మండల నాయకులను నీలా గ్రామానికి చెందిన కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు పనుల కోసం పార్టీలు మార్చే అతన్ని ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేశాడని, గతంలో తమ పై పోలీసు కేసులు పెట్టించిన ఆయన పార్టీలో కొనసాగితే తాము ప్రచారానికి దూరంగా ఉంటామని మండల నాయకులకు వివరించారు. నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందవద్దని ఎవరిస్థానం వారికే ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, మాజీ అధ్యక్షుడు సాయరెడ్డి కార్యకర్తలకు నచ్చజెప్పారు.

సీపీని కలిసిన ఐఎంఏ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో శనివారం సీపీ కార్యాలయంలో సీపీ కల్మేశ్వర్‌ను సభ్యులు కలిశారు. ఇటీవల జరిగిన ఘటనలో వైద్యుడికి వచ్చిన బెదిరింపు కాల్స్‌ను నిరసిస్తూ వినతి అందజేశారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీశైలం మాట్లాడుతూ.. ఇటీవల ఆస్పత్రిలో జరిగిన ఘటనకు సంబంధించి బెదిరింపు చర్యలకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, రక్షణ కల్పించాలని కోరారు. ఐఎంఏ సభ్యులు డాక్టర్ ఏలేటి రవీంద్రరెడ్డి, డాక్టర్లు కవితారెడ్డి, అయ్యప్ప చంద్రశేఖర్, ప్రజ్ఞ, అనుమల్ల సత్యనారాయణ, రాంమోహన్ రావు, వినోద్ కుమార్ గుప్తా, వినయ్ కుమార్ ధన్‌పాల్, విశ్వతేజ, హర్ష గౌడ్, భండారి సుజాత, ప్రియాంక, తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



బెజ్జోరాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



శాఖాపూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

సాక్షి, నెట్‌వర్క్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కోరారు. భీమ్‌గల్ మండలంలోని బెజ్జోరా, పిప్రి గ్రామాల్లో ఎమ్మెల్యే శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బెజ్జోరా ఉపాధి హామీలను కలిసి బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. నవీపేట మండలంలోని మోకన్‌పల్లి, అంజుమాన్ ఫారమ్, నాడాపూర్, జన్నెపల్లి, శాఖాపూర్‌లో జెడ్పీ చైర్మన్, బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ – 01.05, 7.00 టిల్లు స్క్వేర్ – 4.00, శబరి (తెలుగు) – 10.15
స్క్రీన్-2 –	ప్రసన్నవదనం (తెలుగు)– 12.40, 6.40, 9.45 మంజుమ్మల్ బాయ్స్ – 3.45
స్క్రీన్-3 –	ఆ ఒక్కటీ అడక్కు – 12.30, 3.25, 6.20, 9.15
స్క్రీన్-4 –	బాక్ (తెలుగు)– 12.00, 3.10, 6.20, 9.30

బోధన్‌లో భద్రతా వారోత్సవాలు



బోధన్‌టౌన్/ బోధన్ రూరల్: పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో శనివారం విద్యుత్ శాఖ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలకు విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రవీందర్ హాజరై మాట్లాడారు. విద్యుత్‌ను క్రమపద్ధతిలో వినియోగించుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉద్యోగులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని, సిబ్బంది ఒత్తిడిలో మరమ్మత్తుల పనులు చేయొ ద్దని అన్నారు. అనంతరం విద్యుత్ వాఖ పనితీరు, విద్యుత్‌ను ఉపయోగించడంపై కళాకారుల బృందం పాడిన పాటలు అందరినీ అలరించాయి. ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన ఉద్యోగులకు మౌనం పాటించి నివాళులర్పించారు. భద్ర తా వారోత్సవాల్లో డీఈ ముక్తార్, వెంకట రమణ, డివిజన్ డీఈలు బెనర్జీ, రవికుమార్, ఏఈలు నాయిని కృష్ణ, ఆనంద్, కళ్యాణ్, విథున్, నర్సారెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, సబ్ ఇంజినీర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.